# ANDHRAJYOTHI

## 16.07.2016 EASTGODAVARI

'నన్నయ'లో తాత్కాలిక ప్రాతిపదికన అధ్యాపకుల నియామకానికి

# దరఖాస్తుల ఆహ్వానం

**రాజానగరం:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 2016-17 విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక ప్రాతిపదికన అధ్యాపకులను భర్తీ చేయనున్నట్టు ఉప కులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు శుక్రవారం తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 13 కోర్సులు ప్రారంభించామని, వాటికి సంబంధించి అధ్యాపక పోస్టులకు అర్హతలు, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. ఆయా సబ్జెక్టుల్లో నెట్/ఏపీసెట్/పీహెచ్‌డీ అర్హతగా ఉండాలన్నారు. పొలిటికల్‌సైన్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, కామర్స్, బోటనీ, ఫిజిక్స్, మేథమెటిక్స్, అప్లయిడ్ మేథమెటిక్స్, పాలిమార్ సైన్స్ కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో అవసరం మేరకు అధ్యాపకులను భర్తీ చేస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి 40 మా ర్కులకు ఇంగ్లీషు, 60 మార్కులకు ఆయా సబ్జెక్టుల్లో రాత పరీక్ష నిర్వహిస్తారు. ఇంగ్లీషు కేవలం అర్హత పరీక్ష మాత్రమేనని, ఇందులో అర్హత సాధించి సబ్జెక్టు పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించినవారిని ఇంటర్వ్యూలకు పిలుస్తామని, నియామకాలన్నీ మెరిట్ ప్రాతిపదికన జరుగుతాయన్నారు. అసక్తి కలిగిన వారు నన్నయ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి చేసి ఆగస్టు ఒకటో తేదీలోగా విశ్వవిద్యాలయానికి చేరాలా పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు తమ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

# SAKSHI

## 'నన్నయ'లో తాత్కాలిక అధ్యాపకుల నియామకాలు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో తాత్కాలిక (అడ్‌హాక్) ప్రాతిపదికన అధ్యాపకుల నియామకాలు చేపడుతున్నట్టు ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు తెలిపారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఆగస్టు ఒకటిలోగా తమ దరఖాస్తులను పంపించాలన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి మరో 13 కోర్సులు ప్రవేశపెట్టామని, వాటికి అవసరమైన అధ్యాపకుల నియామకాలు చేపట్టామని చెప్పారు. 2016–17 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నియామకాలు జరుగుతాయన్నారు. నెట్, ఏపీసెట్, పీహెచ్‌డీ చేసినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పొలిటికల్ సైన్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్, కామర్స్, బోటనీ, ఫిజిక్స్, మేథమెటిక్స్, పాలిమర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో అవసరం మేరకు ఈ నియామకాలు జరుగుతాయన్నారు. అభ్యర్థులకు 40 మార్కులకు ఇంగ్లిష్, 60 మార్కులకు సబ్జెక్టుల్లో రాత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇంగ్లిష్ పరీక్ష కేవలం అర్హత పరీక్ష మాత్రమేనని, ఇందులో అర్హత సాధించినవారిలో సబ్జెక్టుకు సంబంధించి ఎక్కువ మార్కులు వచ్చినవారిని ఇంటర్వ్యూలకు పిలుస్తామన్నారు. మెరిట్ ప్రకారం నియామకాలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు www.nannayauniversity.info నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకోవాలని వీసీ సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు ఒకటో తేదీనాటికి యూనివర్సిటీకి అందజేయాలన్నారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

# AKNU NOW CALLING FOR TEACHERS

DC CORRESPONDENT
RAJAHMUNDRY, JULY 15

As the Adi Kavi Nannaya university prepares to introduce 13 new courses from this academic year, it intends to appoint university teachers for various subjects based on pure merit — on an adhoc basis for the year 2016-17.

AKNU vice-chancellor M. Muthyalu Naidu said here on Friday that they were going to appoint teachers for subjects including political science, management studies, botany, physics, mathematics, applied mathematics, polymer science, computer science electronics and instrumentation engineering.

He said that the candidates are supposed to appear for a written test for 100 marks in which 40 marks are allotted for English and the remaining 60 for the subject.